క్లుప్తంగా

పూడికతీత పనుల ప్రారంభం



ప్రధాన డ్రైనులో పూడికతీత పనులు పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీవిద్య

సామర్లకోట: స్థానిక మఠంసెంటర్‌లోని ప్రధాన డ్రైనులో గురువారం పూడికతీత పనులు ప్రారంభించారు. వర్షాలు వచ్చిన సమయంలో మఠంసెంటర్, కూరగాయల మార్కెట్ రోడ్లు చెరువులుగా మారుతుండడంతో ఆయా ప్రాంతాల కౌన్సిలర్లు డ్రైనులో పూడిక తీయాలని మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు చేశారు. దీనికి తోడు డ్రైను మద్యం దుకాణం వద్ద తాగిపడేసిన ప్లాస్టిక్ గ్లాసులను సైతం తొలగించాలని స్థానికులు కమిషనర్‌ను కోరారు. ఈ పనులను కమిషనర్ ఎ.శ్రీవిద్య గురువారం పరిశీలించారు.

మిషన్ అన్నపూర్ణ సేవలు విస్తృతం



భవిత విద్యార్థులకు కంచాలు అందజేస్తున్న రాజేష్‌కుమార్ తదితరులు

పెద్దాపురం: పట్టణానికి చెందిన మిషన్ అన్నపూర్ణ సహాయ నిధి సేవలు మరింత విస్తృతం చేస్తామని ఆ సంస్థ వ్యవస్థాపకుడు దేవత రాజేష్ కుమార్ తెలిపారు. పెద్దాపురంలోని భవిత కేంద్రంలో విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు గురువారం స్టీలు కంచాలను అందజేశారు. ఈ సందర్భంగా భవిత నిర్వాహకుడు దుర్గాప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలోనూ విద్యకు అధిక ప్రాధాన్యమిస్తూ అన్ని విధాల ఆదుకున్నామన్నారు. మరిన్ని సేవవలందించేందుకు సంస్థ ముందడుగు వేస్తుందని రాజేష్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో భవిత సిబ్బంది ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.


చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పిఠాపురం: గొల్లప్రోలు మండలం తాటిపర్తికి చెందిన వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసి చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు గొల్లప్రోలు పోలీసులు తెలిపారు. తాటిపర్తి ఎన్టీఆర్ కాలనీకి చెందిన రౌతు నరసయ్య(33) మద్యానికి బానిసై నిత్యం తాగుతున్నాడు. తన భార్య తాగవద్దని వారించడంతో మనస్తాపానికి చెంది తనకు తానుగా చనిపోవాలనే ఉద్దేశంతో తను కౌలు చేస్తున్న వ్యవసాయ పొలంలో పురుగుల మందును తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. అది చూసిన అతని చిన్నాన్న రామకృష్ణ వెంటనే ఆటోలో ప్రత్తిపాడు గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకెళ్లగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ గవర్నమెంట్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. మృతుని తండ్రి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

వ్యక్తిపై కేసు నమోదు

కొత్తపల్లి: మద్యం మత్తులో ఒక వ్యక్తిని గాయపరిచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు గురువారం పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపల్లి గ్రామానికి చెందిన పకుర్తి సురేష్ గురువారం ఉదయం మద్యం మత్తులో ఉండి అదే కొత్తపల్లి ఊర చెరువు సెంటర్లో ఉన్న ఉయ్యూరి మురళిని కర్రతో గాయపరిచాడు. మురళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సురేష్‌పై ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

సినిమాలు....



పెద్దాపురం సినిమాలు....

లలితా స్క్రీన్-1	:పుష్ప-2
లలితా స్క్రీన్-2	: విడుదల
వీరభద్ర	:బచ్చల మల్లి
శోభా	:యూ
	:ముఫాసా

సామర్లకోటలో

అనుశ్రీ స్క్రీన్ -1	:ముఫాస
అనుశ్రీ స్క్రీన్ -2	: బచ్చల మల్లి
విఘ్నేశ్వర	:పుష్ప-2

అంతా మా ఇష్టం..!

- రోడ్లపై ఆవులు, పందుల సంచారం
- ప్రమాదాల పాలవుతున్న వాహన చోదకులు
- పందులతో ప్రబలుతున్న వ్యాధులు
- ప్రకటనలకే పరిమితం అధికారుల చర్యలు



సామర్లకోట బ్రౌన్‌పేట సెంటర్‌లో బైఠాయించిన ఆవులు

సామర్లకోట: రహదారులపై పశువుల సంచారం వాహన చోదకులకు ప్రమాదకరంగా మారడంతో పాటు ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతోంది. స్థానిక స్టేషన్ సెంటర్, గాంధీచౌక్, పాత తహసీల్దార్ కార్యాలయం, బ్రౌన్‌పేట జంక్షన్, సీబీఎం హైస్కూల్ సెంటర్, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం, మెహర్ కాంప్లెక్స్, మఠంసెంటర్లలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ సెంటర్, మెయిన్ రోడ్డులో సైతం ఇదే పరిస్థితి నెలకొన్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాహన చోదకులు వాపోతున్నారు.

రోడ్లపై వదులుతున్న యజమానులు...

ఆవుల యజమానులు వాటిని పశువుల దొడ్లలో ఉంచుకోవలసి ఉండగా, పాలివ్వని ఆవులను వారు రోడ్లపై విడిచి పెడుతున్నారు. దాంతో అవి సరైన మేత లేక రోడ్ల పక్కన ఉండే గడ్డి, కాగితాలు, పాలిథిన్ కవర్లను తింటూ కాలం గడుపుతున్నాయి.

పందుల స్వైర విహారం...

ఏ వార్డులో చూచినా పందుల సంచారం ఎక్కువగా ఉంటోంది. ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో గుంపులుగా తిరుగుతూ పరిసరాలను పాడుచేస్తున్నాయి. గతంతో పందుల పెంపకం దారులతో సమావేశం ఏర్పాటు చేసి రోడ్లపై తిరుగుతున్న వాటిని పట్టించి దూర ప్రాంతాలకు తరలించారు. వీటి సంచారం వల్ల రోగాలపాలవుతామని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.



యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హైస్కూల్-పాత సామర్లకోట రోడ్డులో సంచరిస్తున్న పందులు

ప్రచారానికే పరిమితం



ఆవులు, పందులు రోడ్లపై **కనిపిస్తే చర్యలు** ఉంటాయని **అధికారులు మైక్ ద్వారా** ప్రచారం **చేస్తున్నారు తప్పితే** తీసుకుంటున్న **చర్యలు** మాత్రం శూన్యం. **మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో** ఈ అంశంపై చర్చ **జరిగినపుడు మాత్రం** కంటి తడుపుగా రెండు, **మూడు ఆవులను** మెప్మా కార్యాలయ ఆవరణకు **తరలించారు**. – పిట్టా సత్యనారాయణ, కౌన్సిలర్, సామర్లకోట

ప్రజా ప్రతినిధుల సహకారంతోనే నిర్మూలన



ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. దీని కోసం ప్రజాప్రతినిధులు పూర్తిగా సహకరిస్తే పట్టణంలో ఆవులు, పందులు తిరగకుండా చేయడం కష్టం కాదు. గతంలో ఆవులను పట్టుకుని అపరాధ రుసుం విధించారు. ఆవుల పెంపకందారుల నుంచి రోడ్లపై తిరగకుండా చేస్తామని బాండ్లపై సంతకాలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. దాని ప్రకారం కేసుల నమోదు ఉంటుంది. గోశాలలో కూడా ఆవుల పెంపకం కష్టంగా మారింది.

– **జవహర్ రాజశేఖర్**, శానిటరీ ఇన్‌స్పెక్టర్, సామర్లకోట

పిండినల్లి నివారణపై అప్రమత్తం

సీనియర్ శాస్త్రవేత్త సునీత



రైతులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్త సునీత

పెద్దాపురం: కర్ర పెండలం సాగులో రైతులు పిండినల్లి నివారణపై అప్రమత్తంగా ఉండాలని ఉద్యాన శాఖ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి.సునీత అన్నారు. మండలంలోని కొండపల్లి, ఆర్‌బీ పట్నం, కట్టమూరు గ్రామాల్లో పిండినల్లి నివారణపై సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖాధికారి ఎస్.సుజాత అధ్యక్షతన జరిగిన సమావేశంలో శాస్త్రవేత్తలు సునీత, ఎం.సంపత్‌కుమార్ మాట్లాడుతూ పిండినల్లి రకం మన ప్రాంతంలో లేదని, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో మాత్రం నల్లి సమస్య అధికంగా ఉందన్నారు. ఎర్ర నల్లి సమస్య మన ప్రాంతంలో ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు ఎం.చిలకమ్మ, సత్య, చంద్రరావు, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

దొరబాబును కలిసిన పాగా



దొరబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపిన పాగా సురేష్‌కుమార్

సామర్లకోట: పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడిగా నియమితులైన కౌన్సిలర్ పాగా సురేష్‌కుమార్ గురువారం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దవులూరి దొరబాబును కలిసారు. దొరబాబు స్వగృహంలో ఆయన తన అనుచరులతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని అన్నారు. ప్రతి వార్డులో కమిటీలు ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహించి ప్రజా సమస్యలను గుర్తించి దొరబాబు దృష్టికి తీసుకువెళ్లతానని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి సేపెని సురేష్, ఇరుసుమళ్ల సాయి, పెద్దాపురం మైనారీ అధ్యక్షుడు జానీ తదితరులు పాల్గొన్నారు.

‘వర్గీకరణ’పై వినతిపత్రాల సమర్పణ

సామర్లకోట: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు జిల్లా కార్యదర్శి నేతల హరిబాబు ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు గురువారం వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీవర్గీకరణపై ఏర్పాటు చేసి ఏక సభ్య కమిషన్ చైర్మన్ కాకినాడ జిల్లా కలెక్టరు కార్యాలయంలో అభిప్రాయ సేకరణ సందర్భంగా వర్గీకరణకు వ్యతిరేకంగా హరిబాబు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హరిబాబు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కి పూర్తి వ్యతిరేకంగా ఉన్నదని, ఎస్సీ కమ్యూనిటీలోని ఉప కులాలకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందన్నారు. 2004లో వర్గీకరణను అప్పట్లో సుప్రీంకోర్టు వ్యతిరేకించిందన్నారు. మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టడానికే వర్గీకరణను తెరపైకి తీసుకువచ్చారని హరిబాబు ఆరోపించారు. రాజ్యాంగబద్ధమైన వర్గీకరణ కావాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీలలో మాలలకు జరుగుతున్న అన్యాయంపై వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు.





ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతి పత్రం అందజేసిన వల్లూరి నాని, ఎంఆర్‌పీఎస్ నాయకులు, మాలమహానాడు జిల్లా కార్యదర్శి నేతల హరిబాబు (కుడి నుంచి ఎడమకు)

ఎస్సీ వర్గీకరణ చేయాలి..

ఎస్సీ వర్గీకరణ చేయాలని మాదిగ సంఘ నాయకులు ఏక సభ్య కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు వల్లూరి నాని విలేకర్లకు తెలిపారు. వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిటీతో తమకు న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు నందిక చక్రం, మందపల్లి వెంకన్న, మల్లెల మహేష్, సవరం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో మైనర్ దాడి

- బీరు సీసాతో ఇద్దరిని పొడిచిన బాలుడు
- తీవ్రంగా గాయపడిన వ్యక్తులు
- గొల్లప్రోలులో ఘటన



పిఠాపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు వీరబాబు

పిఠాపురం: మైనర్ బాలుడు మద్యం సేవించడమే కాకుండా ఇద్దరు వ్యక్తులపై బీరు సీసాతో దాడి చేసిన ఘటన గొల్లప్రోలులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒక బాలుడు మద్యం సేవించి గొల్లప్రోలు మెయిన్ రోడ్డులో తిరుగుతూ కనిపించిన వారిని భయభ్రాంతులకు గురి చేశాడు. దారి వెంట ఉన్న సైకిళ్లను కాలితో తన్నుతు భీభత్సం సృష్టించాడు. గొల్లప్రోలు మెయిన్‌రోడ్డు పక్కన ఉన్న అక్కి రెడ్డి వీరబాబు సైకిల్‌ను కాలితో తన్ని పడగొట్టడంతో సైకిల్‌ని ఎందుకు తన్నావని అడిగిన వీరబాబుపై పక్కనే పడి ఉన్న ఖాళీ బీరు సీసాతో దాడికి దిగాడు. వీరబాబును తీవ్రంగా గాయపరిచాడు. సంఘటన స్థలంలో ఉన్న గంధపు రాజేశ్వరరావు అనే వ్యక్తి దీనిని అడ్డుకోగా అతనిపైనా కూడా దాడి చేసి తీవ్ర గాయపరిచాడు. ఆ ఇద్దరిని స్థానికులు పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. గొల్లప్రోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలు ప్రారంభం



పోటీల్లో తలపడుతున్న బాక్సర్లు

పిఠాపురం: స్థానిక ఆర్‌ఆర్‌బీహెచ్‌ఆర్ ప్రభుత్వ హైస్కూల్‌లో 8వ రాష్ట్ర స్థాయి పురుషుల బాక్సింగ్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు రాష్ట్రం నలుములల నుంచీ 150 మంది బాక్సర్లు, కోచ్‌లు, మేనేజర్లు, టెక్నికల్ ఆఫీసర్లు కలిపి 50 మంది వచ్చారని నిర్వహణ కార్యదర్శి పి.లక్ష్మణరావు తెలిపారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ పోటీల్లో తొలి రోజు సుమారు 50 మ్యాచ్‌లు నిర్వహించారు. పోటీలను జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాస్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత డాక్టర్ ఐ.వెంకటేశ్వరరావు, ఏపీ బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి బీపీ లక్ష్మణ్‌దేవ్, కోశాధికారి కె.శ్రీనివాసరావు, టెక్నికల్ కమిటీ చైర్మన్ డి.నాగేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూర్యవతి రామారావు, వైస్ చైర్‌పర్సన్ పద్మ బుజ్జి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.కేశవరావు, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రగ్బీ అసోసియేషన్ చైర్మన్ వి.రామస్వరాజు, అధ్యక్షుడు ఇమిడిశెట్టి నాగేంద్ర కుమార్, కోశాధికారి బి.నవీన్ పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి



కొత్తపల్లిలో మాట్లాడుతూన్న తహసీల్దార్ చిన్నారావు



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి

కొత్తపల్లి: గ్రామాల్లోని భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ చిన్నారావు అన్నారు. స్థానిక గ్రామ సచివాలయం వద్ద గురువారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సులో అందిన ప్రతి దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రంపాలెంలో..

సామర్లకోట: రైతుల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ కొప్పూరి చంద్రశేఖరరెడ్డి అన్నారు. గురువారం చంద్రంపాలెం పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల దస్తావేజులోను, వారి స్వాధీనంలో ఉన్న భూమి మరొకరికి రికార్డు అయితే రీ సర్వేలో మార్చి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. భూములకు సంబంధించిన యథార్థ పరిస్థితులపై ప్రతి రైతు సహకరించాల్సి ఉంటుందన్నారు. అవసరమైన సమయంలో నోటీసులు ఇచ్చి రైతులకు న్యాయం చేస్తామన్నారు. సదస్సులో ఐదు ఆర్జీలు వచ్చాయని. సర్పంచ్ చీమల భవాని, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ వై.శ్రీనివాసు, మండల సర్వేయర్ పి.సీతారామాచార్యులు, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాసంలో ప్రత్యేక బస్సులు

కాకినాడ: ధనుర్మాసం సందర్భంగా కాకినాడ ప్రాంత భక్తుల సౌకర్యార్థం నవజనార్దన పారిజాతాలు, సప్త శ్రీనివాసాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు జిల్లా ప్రజా రవాణాధికారి ఎం.శ్రీనివాసరావు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను ఆయన గురువారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ధవళేశ్వరం, మడికి, జొన్నాడ, ఆలమూరు, మండపేట, కపిలేశ్వరపురం, మాచర, కోరుమిల్లి, కోటిపల్లి క్షేత్రాలకు సంబంధించి నవపారిజాతాలకు ఉదయం 6 గంటలకు బయలుదేరి రాత్రి 8 గంటలకు చేరుకుంటాయన్నారు. ఈ బస్సు టిక్కెట్ పెద్దలకు రూ.320, చిన్నపిల్లలకు రూ.250 నిర్ణయించామన్నారు. అలాగే సప్త శ్రీనివాసాలుగా యానాం, అప్పనపల్లి, అబ్బిరాజుపాలెం, కొడమంచిలి, అన్నవరప్పాడు, వాడపల్లి, మండపేట ప్రాంతాలకు బస్సులు నడుపుతామన్నారు. ఈ బస్సు తెల్లవారు జామున 4 గంటలకు ఇక్కడి నుంచి బయలుదేరి రాత్రి 9 గంటలకు తిరిగి చేరుతుందన్నారు. పెద్దలకు రూ.475, పిల్లలకు రూ.370గా నిర్ణయించామన్నారు. ఇవి కాకుండా ఏ ఇతర క్షేత్రాలు అయినా స్పెషల్ బస్సులు కావాలంటే నడుపుతామని, రిజర్వేషన్ కోసం కాకినాడ డిపో మొబైల్ నెంబర్లు 99592 25543, 99582 25564, 73829 10658, 73829 10596 నెంబర్లను సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ డిపో అసిస్టెంట్ మేనేజర్లు పి.బాలకృష్ణ, ఎస్‌కేఎం బాషా, పీఆర్వో సీహెచ్ వెంకటరాజు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు, కార్యదర్శులకు నేడు శిక్షణ

సామర్లకోట: మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, గ్రేడ్-1 నుంచి గ్రేడ్-4 వరకు ఉన్న పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం ఒక రోజు శిక్షణ ఉంటుందని ఎంపీడీఓ కె.హిమామహేశ్వరి గురువారం తెలిపారు. పంచాయతీలలో అభివృద్ధి ప్రణాళికలు తయారుచేసే అంశంపై గ్రామాల్లో గుర్తించాల్సిన అంశాలను శిక్షణలో తెలియజేస్తారన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, కార్యదర్శులతో పాటు గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, కంప్యూటర్ ఆపరేటర్లు హాజరు కావాల్సి ఉంటుంద న్నారు.

కొత్తపల్లిలో..

కొత్తపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు, ఎంపీటీసీలకు, జెడ్పీటీసీకు శుక్రవారం గ్రామ పంచాయతీల సుస్థిరమైన అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో రవికుమా ర్ తెలిపారు. ఈ శిక్షణకు ప్రజాప్రతినిధులందరూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఈ శిక్షణ ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఉంటుందన్నారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

సామర్లకోట: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల వల్ల శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గణేష్ కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ మేరకు ఏపీఈపీడీసీఎల్ ఈఈ ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు ‘ప్రతిధ్వని’ కవితా సంకలనం ఆవిష్కరణ

పెద్దాపురం: సీపీఎం కాకినాడ జిల్లా మహాసభల సందర్భంగా ఈ నెల 20వ తేదీన సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో ‘ప్రతిధ్వని’ కవితా సంకలనాన్ని ఆవిష్కరించనున్నట్లు సాహితీ స్రవంతి కార్యదర్శి కొత్త శివ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జోస్యుల కృష్ణబాబు అధ్యక్షతన జరిగిన ఆవిష్కరణ సభకు సాహితీ ప్రస్థానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజీ ప్రతిధ్వని పుస్తక సమీక్ష చేస్తారన్నారు. కవులు, కళాకారులు, సాహిత్యాభిమానులు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నై సెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నై సెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రాగచ్చి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లాం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కోయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రూఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25